
క్లుప్తంగా

నంది హనుమంతు వాహనంపై విహారం


పురవీధుల్లో ఊరేగుతున్న స్వామివారు

వేములవాడ: వేములవాడ రాజన్న ఆలయంలో జరుగుతున్న శ్రీ రామ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి స్వామివారి ఉత్సవ మూర్తులను నంది హనుమంతు వాహనంపై ఊరేగించారు. అందంగా అలంకరించిన వాహనంపై పురవీధుల్లో ఊరేగించారు.

హనుమాన్ జయంత్యుత్సవాలు


పూజలు చేస్తున్న స్వాములు

వేములవాడఅర్బన్: వేములవాడ మండలం అగ్రహారం శ్రీ హనుమాన్ ఆలయంలో జయంత్యుత్సవాలు ప్రారంభమైనట్లు ఆలయ ఈవో శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం స్వామివారికి సుప్రభాతం, బాలభోగం, హారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ, ఆనంతరం అఖండ దీపారాధన, పుణ్యహ వాచనం, రుత్వికరణము అంకురార్పణం ఆనంతరం మహానివేదన హారతి తదుపరి భజన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు తదితరులు ఉన్నారు.

కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు



గంభీరావుపేట: ఎల్లారెడ్డిపేట మండలంలో యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు కావేరి మండల సమాఖ్య ప్రతినిధులు తెలి పారు. మండలంలోని వెంకటాపూర్, ఆగ్రహా రం, హరిదాస్‌నగర్ గ్రామాల్లో కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు స్థలాలను శుక్రవారం ప రిశీలించారు. మండలంలో ఇప్పటివరకు తొ మ్మిది కొనుగోలు కేంద్రాలు మాత్రమే ఉండేవని, ప్రస్తుతం మరో 17 కేంద్రాల ఏర్పాటుకు అనుమతి లభించిందన్నారు. మొత్తం 26 కేంద్రాలు మండల సమాఖ్య ధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. కేంద్రాల నిర్వహణ బా ధ్యత సీసీలు, వీవోఏలు చూసుకుంటారన్నారు.

కందకాల తవ్వకం పనులు పరిశీలన


పనులు పరిశీలిస్తున్న అధికారి

వీర్నపల్లి: మండలంలోని బాబాయి చెరువు తండాలో ఉపాధిహామీ కింద జరుగుతున్న కందకాల తవ్వకం పనులను క్వాలిటీ కంట్రోలర్ ఆఫీసర్ నవీన్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మేట్లతో మాట్లాడారు. ఉపాధి హామీ పనులను నిర్దేశించిన కొలతల ప్రకారం చేస్తే కూలీలకు సరైన వేతనం అందుతుందన్నారు. ఇక్కడ ఏపీవో శ్రీహరి, టెక్నికల్ అసిస్టెంట్ గంగాధర్, ఎఫ్ఏ రాజు, తదితరులు పాల్గొన్నారు.

పుస్తకావిష్కరణ


పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

తంగళ్లపల్లి: మండలంలోని తాడూర్ గ్రామానికి చెందిన తెలుగు ఉపాధ్యాయుడు గుర్రం అంజయ్య తాను రచించిన హంసనీతి శతకం పుస్తకావిష్కరణను శుక్రవారం ఆయన గురువు తోట నర్సయ్య చేతులమీదుగా ఆవిష్కరించారు. తోట నర్సయ్య మాట్లాడుతూ..విద్యార్థులు చదువుపై శ్రద్ధచూపి ఉన్నతస్థాయిలో రాణించాలన్నారు. పాఠశాలలో సరస్వతిదేవి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తానన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బూర రవీందర్, సీనియర్ ఉపాధ్యాయుడు కవి దూడం మనోహర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

వృద్ధురాలిపై కోతుల దాడి

ముస్తాబాద్: మండలకేంద్రానికి చెందిన కట్కూరి బాలవ్వ (80)పై శుక్రవారం రాత్రి కోతులు దాడిచేసి గాయపర్చాయి. ఇంటి ముందు అరుగుపై కూర్చున్న బాలవ్వపై కోతులు దాడిచేయడంతో చికిత్స నిమిత్తం ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు.

వంతెనలు నిర్మించరు.. కష్టాలు తీరవు

- అక్కపల్లి శివారు వాగు, పలుగ్రామాల్లో కల్వర్టులపై రవాణా కష్టాలు
- ఏటా వర్షాకాలంలో తిప్పలు
- గతంలో వంతెనల నిర్మాణానికి సర్వేచేసి చేతులు దులుపుకున్న అధికారులు
- ఇబ్బంది పడుతున్న వాహనదారులు


అక్కపల్లి వాగుపై ప్రవహిస్తున్న వరదనీరు (ఫైల్)

ఎల్లారెడ్డిపేట: వంతెన నిర్మాణం లేక మూడు మండలాల ప్రజలు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని అక్కపల్లి శివారు లేత మామిండ్ల వాగుపై వంతెన నిర్మాణానికి మోక్షం లభించడం లేదు. నాలుగేళ్ల క్రితం గ్రామస్తులు వాగుపై వంతెన నిర్మించాలని కోరుతూ ప్రభుత్వానికి నివేదించారు. దీంతో అధికారులు సర్వేలు చేసి ప్రభుత్వానికి ప్రతిపాదనలు అదించారు. దీంతో వంతెన నిర్మాణం పూర్తవుతుందని ఆశించిన ప్రయాణికులకు నిరాశే మిగిలింది. ఎల్లారెడ్డిపేట, కోనరావుపేట, వీర్నపల్లి మండలాల ప్రజలకు ఈ వంతెన నిర్మాణంతో వర్షాకాలంలో ప్రయాణాలు సాగించేందుకు ఇబ్బందులు తప్పుతాయి. అయితే వంతెన నిర్మాణంలో జాప్యం జరుగుతుండడంతో వర్షాకాలంలో ఈ రహదారి గుండా ప్రయాణం చేసే పరిస్థితి లేకపోవడంతో కోనరావుపేట మండలానికి రాకపోకలు నిలిచిపోతున్నాయి. వంతెన నిర్మించి రవాణా కష్టాలు తీర్చాలని అప్పటి మంత్రి కేటీఆర్‌కు అక్కపల్లి గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. మండలంలోని సింగారం శివారులోని పాలేటివాగు, పెద్దమ్మ ఒర్రె, పీతిరి ఒర్రెలలోని లోతట్టు కల్వర్టులపై శాశ్వత వంతెనలు కలగానే మిగిలాయి.

తారురోడ్డు వేసినా..

ఎల్లారెడ్డిపేట నుంచి మరిమడ్లకు వెళ్లే ప్రధాన రహదారి నుంచి అక్కపల్లి మీదుగా కోనరావుపేట మండలం మల్కపేట వరకు తారురోడ్డు వేశారు. అటవీ ప్రాంతం గుండా దూరభారం తగ్గించేందుకు పెద్ద ఎత్తున నిధులు వెచ్చించి రోడ్లు వేసినా వంతెన లేకపోవడంతో ఫలితం లేకుండాపోతోంది. లేతమామిండ్ల వాగు దాటితేనే అక్కపల్లి మీదుగా అటు కోనరావుపేట, ఇటు వీర్నపల్లి మండలాలకు ప్రయాణం చేయాల్సి ఉంటుంది. వంతెన నిర్మించకపోవడంతో ప్రతి సీజన్‌లో నీరుపారే వాగుపై వాహనాలు వెళ్లడం ఇబ్బందిగా మారింది. ప్రస్తుతం లోతట్టులో ఉన్న కల్వర్టుపై ఏర్పడిన గుంతలతో నీటిలో అవి కనిపించక వాహనాలు దెబ్బతింటున్నాయి.

వానాకాలంలో రాకపోకలు బంద్

అక్కపల్లి శివారు లేతమామిండ్ల వాగుపై వర్షాకాలంలో ప్రయాణాలు నిలిచిపోతున్నాయి. పెద్దఎత్తున నీటి ప్రవాహంతో వాహనాలను దారి మళ్లిస్తారు. ఏటా వర్షాకాలంలో ఈ ప్రాంత ప్రజలకు ఇదే పరిస్థితి. కోనరావుపేట నుంచి వచ్చే వాహనాలను బుగ్గరాజేశ్వర తండా మీదుగా అల్మాస్‌పూర్ నుంచి ఎల్లారెడ్డిపేట మండలకేంద్రానికి చేరే విధంగా చూస్తారు. ఈదారిగుండా నీటి ప్రవాహంతో పలుసార్లు ప్రమాదాలు జరిగిన సంఘటనలున్నాయి. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్పందించి ఇప్పటికైనా లేత మామిండ్ల వాగుపై వంతెన నిర్మాణానికి నిధులు కేటాయించి శాశ్వత పరిష్కారం చూపాలని మూడు మండలాల ప్రజలు కోరుతున్నారు.

నిధుల కోసం విన్నవించాం



లేత మామిండ్ల వాగుపై వంతెన నిర్మించాలని నాలుగేళ్ల క్రితం ప్రభుత్వాన్ని కోరాం. వంతెన లేకపోవడంతో గ్రామంతో పాటు పక్క మండలాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఇటీవల ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డికి వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని విన్నవించాం. నిధులు కేటాయించి రవాణా కష్టాలు తీర్చాలి.

– గోగూరి ప్రదీప్‌రెడ్డి, అక్కపల్లి

ఇబ్బంది పడుతున్నాం



వాగుపై వంతెన లేక వర్షం పడినప్పుడల్లా వాగు దాటేందుకు ఇబ్బంది పడుతున్నాం. కల్వర్టుపై గుంతలతో ప్రమాదాలు జరుగుతున్నాయి. నీరు పారడం వల్ల ఎక్కడెక్కడ గుంతలు ఏర్పాడ్డాయో కనిపించడం లేదు. వాహనాలు రిపేరుకు వస్తున్నాయి. మంత్రి కేటీఆర్ స్పందించి వంతెన నిర్మాణాన్ని పూర్తి చేసే విధంగా చూడాలి.

– మందాటి భానుచందర్, అక్కపల్లి



బోయినపల్లి: బోయినపల్లి నుంచి మర్లపేట వైపు వెళ్లే రోడ్డులో రోడ్డును ముళ్ల చెట్లు కమ్మేశాయి. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఒక్కోసారి ముళ్ల చెట్లు వాహనదారులకు తగిలి ప్రమాదాలబారిన పడుతున్నారు. రోడ్డును కమ్మేసిన ముళ్ల చెట్లను తొలగించాలి. – నల్లగొండ అనిల్‌కుమార్, బోయినపల్లి

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి :
సాయితేజ, పీఆర్, ఏఈ, బోయినపల్లి, సెల్ నంబర్: 9849781096

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యం

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్


ఆది శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

వేములవాడఅర్బన్: విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యమని వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, కేరళ మోడల్ స్కూల్‌లో వార్షికోత్సవ వేడుకలకు శుక్రవారం ఆయన హాజరై మాట్లాడారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో వందశాతం హాజరు ఉన్న విద్యార్థులను సన్మానించారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ.. ఐటీఐలను ఏటీసీలుగా మార్చామని, రూ.42 కోట్లతో రుద్రంగి మండలకేంద్రంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం విప్‌ను సన్మానించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి బన్నాజీ, ఉపాధ్యాయులు యాదగిరి, హరికృష్ణ, బాబురావు, సత్యనారాయణ, మాధవి, రాధిక, సవిత, సరళ, నాయకులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలి

- మాజీ పీసీసీ అధ్యక్షుడు హనుమంతరావు


మాట్లాడుతున్న హనుమంతరావు

ఇల్లంతకుంట: బడుగు, బలహీన వర్గాల రిజర్వేషన్లు 50 శాతంగా ఉండేలా పార్లమెంట్‌లో బిల్లు పాస్ చేయాలని మాజీ పీసీసీ అధ్యక్షుడు, మాజీ ఎంపీ వి.హనుమంతరావు కోరారు. మండలంలోని రామాజీపేట రామాలయంలో శుక్రవారం పూజలు నిర్వహించారు. స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. స్వామివారి కల్యాణోత్సవ వేడుకలు వేద పురోహితుల మధ్య జరిపించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ... దేశ జనాభాలో 10 శాతం ఉన్న అగ్రకులాలు అన్ని విధాలా అభివృద్ధి చెందుతుంటే.. 90 శాతం ఉన్న బడుగు, బలహీనవర్గాలు అట్టడుగు స్థాయిలో ఉన్నారన్నారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కులగణన చేపట్టి వెనుకబడ్డ కులాలకు 42శాతం రిజర్వేషన్ కల్పించారని కొ నియాడారు. నాయకులు గంప మహేందర్, పా శం రాజేందర్‌రెడ్డి, సంగీతం శ్రీనివాస్, గోలి వెంకటరమణ, కేతిరెడ్డి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కల్యాణం.. కమనీయం


స్వామివారి కల్యాణం జరిపిస్తున్న అర్చకులు

ఎల్లారెడ్డిపేట: మండలంలోని రాచర్లగొల్లపల్లిలో శ్రీ వేణుగోపాలస్వామి వారి కల్యాణ వేడుకలు శుక్రవారం వైభవంగా నిర్వహించారు. శివరామకృష్ణ భజన మండలి, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రధానార్చకులు బుగ్గ వాసుశర్మ కల్యాణ వేడుకలు జరిపించారు. మూడు రోజులుగా బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఉదయం స్వామి వారి గరుడసేవ, స్థాపిత పూజ, మూలమంత్ర హవనం, నవగ్రహ హవనం నిర్వహించారు. పండితులు స్వామివారి కల్యాణం జరిపించారు. అనంతరం స్వామివారి ఉత్సవ విగ్రహాలను రథంపై ఉంచి, పురవీధుల్లో ఊరేగించారు. ఈ సందర్భంగా కొండ రమాదేవి- ఆంజనేయులుగౌడ్ దంపతులు భక్తులకు అన్నదానం చేశారు. అర్చకులు కృష్ణమూర్తిశర్మ, బుగ్గ శ్రీనివాస్‌శర్మ, ఆంజనేయశర్మ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు గౌస్, మండలాధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, నాయకులు బండారి బాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, లింగంగౌడ్, రాజయ్య, బిచ్చాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా మహాసభలను విజయవంతం చేయండి


మాట్లాడుతున్న గుంటి వేణు

తంగళ్లపల్లి: సీపీఐ ఆధ్వర్యంలో ఈనెల 12, 13న మండలకేంద్రంలోని ఫ్రెండ్స్‌క్లబ్‌లో నిర్వహించనున్న జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా కార్యదర్శి గుంటి వేణు అన్నారు. జిల్లెల్లలో నిర్వహించిన గ్రామ మహాసభలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో గ్రామశాఖ కార్యదర్శి బాచుపల్లి శంకర్, సహాయ కార్యదర్శి బర్ల శ్రీనివాస్, బాలరాజు, శంకరానందు, బాలమల్లు, రాజయ్య, సుదర్శన్, రాజలింగం, కమలాకర్, చంద్రశేఖర్, శ్రీనివాస్, నర్సయ్య, లక్ష్మణ్, అనిల్, మహేశ్, రమేశ్, అభిలాష్, బాలయ్య పాల్గొన్నారు.

ముస్లింల నిరసన



తంగళ్లపల్లి: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్ బోర్డు బిల్లును నిరసిస్తూ మండలకేంద్రంలో ముస్లింలు శుక్రవారం మసీదులో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మండల ముస్లిం మైనారిటీ అధ్యక్షుడు మహమ్మద్ హమీద్ మాట్లాడారు. కార్యక్రమంలో ఎండీ.హైదర్, ఎండీ.సలీం, ఎండీ.ఇమామ్, ఎండీ.సర్దార్ ఖాన్, మౌలానా ఎండీ.గౌసుద్దీన్, ఆసీఫ్, మహ్మద్ సలీమ్, జానీ, ఆరీఫ్, చాంద్‌మియా తదితరులు పాల్గొన్నారు.

చర్యలు తీసుకోవాలి

ఇల్లంతకుంట: సిద్ధిపేటలోని హౌసింగ్ బోర్డు కాలనీలో హనుమాన్ ఆలయ చైర్మన్ రాష్ట్ర ప్రజా సంఘాల అధ్యక్షుడు చంద్రంపై దాడిచేసి దుర్భాషలాడడం అమానుషమని మండల ప్రజాసంఘాల సీనియర్ నాయకులు మంద రాజు ఆరోపించారు. నిందితులపై చర్యలు తీసుకోవాలన్నారు.

ఎస్సీ, ఎస్టీలకు అండగా నిలవాలి


ముస్తాబాద్ : ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్యను సన్మానిస్తున్న కొమ్ము బాలయ్య

ముస్తాబాద్: బాధిత ఎస్సీ ఎస్టీలకు కమిషన్ అండగా నిలవాలని చైర్మన్ బక్కి వెంకటయ్యకు జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యుడు కొమ్ము బాలయ్య శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి, ప్రభుత్వ పథకాల వర్తింపునకు కమిషన్ మరింత కృషి చేయాలని కోరారు. ప్రభుత్వ అధికారుల వేధింపులకు గురైన ఎస్సీ, ఎస్టీలకు న్యాయం చేయాలని కోరామని బాలయ్య వివరించారు. తొలిసారిగా జిల్లాకు వచ్చిన కమిషన్ చైర్మన్ వెంకటయ్యను సన్మానించామని విజిలెన్స్ కమిటీ సభ్యుడు బాలయ్య తెలిపారు.

వేములవాడరూరల్: దళితులకు పట్టాలు ఇచ్చినా స్థలాలు కేటాయించలేదని, వెంటనే విచారణ చేపట్టి న్యాయం చేయాలని వేములవాడుకు వచ్చిన ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యకు వినతిపత్రం అందించారు. వట్టెంలలో సర్వేనంబర్ 353లో దళితులకు 12 ఎకరాల భూమి కేటాయించి పట్టా పుస్తకాలు ఇచ్చినా మోఖాపై భూమిని చూపలేదన్నారు. నమిలిగుండుపల్లిలో గతంలో నాలుగెకరాల భూమి కేటాయించి పట్టాలు ఇవ్వలేదని పేర్కొన్నారు. అధికారులను ఆదేశించి దళితులకు న్యాయం చేయాలని వట్టెంల మాజీ సర్పంచ్ గుడిసె విషువర్ధన్ ఆయనను కోరారు.

వీర్నపల్లి: పీపుల్స్‌వార్ దళంలో పనిచేసి లొంగిపోయిన తనకు ప్రభుత్వం ప్రకటించిన పునరావాసం కల్పించాలని గర్జనపల్లికి చెందిన మాజీ నక్సలైట్ గుంటుకు రవి అలియాస్ అశోక్ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను కలిసి విన్నవించారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక


రామ్ చరణ్


వినయ్

ఇల్లంతకుంట: మండలకేంద్రానికి చెందిన ఇద్దరు విద్యార్థులు జాతీయ స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీలకు ఎంపికయ్యారు. రహీంఖాన్‌పేట ఆదర్శ పాఠశాలలో చదువుతున్న దయ్యాల రామ్‌చరణ్, మండలకేంద్రంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో తొ మ్మిదో తరగతి చదివే దోమకొండ వినయ్ ఎంపికయ్యారు. ఈనెల 7నుంచి 12వరకు బిహార్‌లో జరి గే జాతీయస్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీలకు ఎంపికైనట్లు స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు రాజు పేర్కొన్నారు.

కాంగ్రెస్ నాయకుల పాదయాత్ర


పాదయాత్ర చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

వేములవాడరూరల్: వేములవాడ రూరల్ మండలంలోని చెక్కపల్లి, ఎదురుగట్లలో శుక్రవారం సాయంత్రం జైభీం, జైబాపు, జైసంవిధాన్‌లో భాగంగా పాదయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో ప్రోగ్రాం జిల్లా కోఆర్డినేటర్ చక్రధర్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ రొండి రాజు, నాయకులు వకుళాభరణం శ్రీనివాస్, రంగు వెంకటేశ్, సోయినేని కరుణాకర్, సామ తిరుపతిరెడ్డి, సోమినేని బాలు, బండ శ్రీనివాస్, చెరుకు శంకర్, స్థానిక నాయకులు పాదయాత్రలో పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ జే టోని, జిల్లా కాంగ్రెస్ నాయకుడు చిలుక రమేశ్ ఆధ్వర్యంలో మండలంలోని తాడూర్, గోపాలరావుపల్లె, పాపయ్యపల్లె గ్రామాల్లో భారత రాజ్యాంగ పరిరక్షణ రిలే పాదయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయాల చైర్మన్ నాగుల సత్యనారయణ, ఏఎంసీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగంగౌడ్, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు చుక్క రాజేశేఖర్, నాయకులు మిరాల శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సన్నబియ్యం సద్వినియోగం చేసుకోవాలి


ముస్తాబాద్ : బియ్యం పంపిణీని ప్రారంభిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ముస్తాబాద్: పేదల కడుపు నింపేందుకే ప్రభుత్వం సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించిందని ఆపార్టీ మండల అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని గూడెం, చిప్పలపల్లి, మోహినికుంట గ్రామాల్లో సన్నబియ్యం పంపిణీని శుక్రవారం ప్రారంభించారు. బాల్‌రెడ్డి మాట్లాడుతూ.. అర్హులైన వారు సన్నబియ్యం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్‌పర్సన్ తలారి రాణి, సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ అంజిరెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు మెరుగు అంజాగౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సురేందర్ రావు, నాయకులు కొండం రాజిరెడ్డి, ఎల్లాగౌడ్, గాడిచర్ల దేవయ్య, బాలయ్య,ప్రభాకర్‌రెడ్డి, రాజలింగం తదితరులు పాల్గొన్నారు.

గంభీరావుపేట: మండలంలోని మల్లారెడ్డిపేటలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్‌పర్సన్ కొమిరిశెట్టి విజయ, తహసీల్దార్ మారుతిరెడ్డి, వైస్ చైర్మన్ అంజిరెడ్డి, నాయకులు తిరుపతి, సతీష్‌రెడ్డి, ఆంజనేయులు, శెట్టి రవి, రాజిరెడ్డి, రమేష్‌రెడ్డి, చంద్రారెడ్డి, వెంకట్‌రెడ్డి, జవన్, శ్రీనివాస్, రాజం, లింగయ్య, దేవరాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బోయినపల్లి: పేదల కడుపు నింపేందుకే ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ చేస్తుందని మండల కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. మండలంలోని కోరెం, విలాసాగర్, అనంతపల్లి తదితర గ్రామాల్లో శుక్రవారం సన్నబియ్యం పంపిణీ ప్రారంభించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వన్నెల రమణారెడ్డి, గడ్డం తిరుపతిరెడ్డి, ఏనుగుల కనుకయ్య, జోగు రవీందర్, డబ్బు వెంకటరెడ్డి తదితరులు ఉన్నారు.

తంగళ్లపల్లి: మండలంలోని లక్ష్మీపూర్‌లో రేషన్‌దుకాణాల ద్వారా సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఏఎంసీ డైరెక్టర్ అరెపల్లి బాలు ప్రారంభించారు. కార్యక్రమంలో గౌరవేని చందు, రేషన్‌డీలర్ మల్లారపు మార్త, నల్లగొండ లక్ష్మీరాజం, రాజు, పసుల తిరుపతి, సునీత, రాణి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

• గురుకుల ప్రవేశాలకు ఎంపిక

గంభీరావుపేట: మండలంలోని కోళ్లమద్ది ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు చెందిన 15 మంది విద్యార్థులు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఐదో తరగతి ప్రవేశాలకు ఎంపికయ్యారు. ఒకే తరగతి నుంచి 15 మంది ఎంపిక కావడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తంచేస్తున్నారు. ప్రైవేటుకు దీటుగా విద్యాబోధన సాగిస్తున్నామని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తొట్ల కుమార్, ఉపాధ్యాయులు తెలిపారు.

• 108లో ప్రసవం

ముస్తాబాద్: మండలంలోని నామాపూర్‌కు చెందిన సీహెచ్ స్రవంతికి శుక్రవారం పురిటినొప్పులు వచ్చాయి. 108 అంబులెన్స్‌లో సిరిసిల్ల జిల్లా ఆసుపత్రికి తరలిస్తుండగా అంబులెన్స్‌లో ప్రసవించింది. తల్లీ బిడ్డా ఆరోగ్యంగా ఉండటంతో వారిని ఆస్పత్రికి తరలించినట్లు ఈఎంటీ మహేశ్ తెలిపారు.

• ఇసుక ట్రాక్టర్ పట్టివేత

ఇల్లంతకుంట: ఇసుకను అక్రమంగా తరలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి శుక్రవారం రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలం కాజీపూర్‌కు చెందిన అనుగొండ మధు (30) పొత్తూరు బిక్కవాగు నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తుండగా మేళ్లచెరువు వద్ద ఇసుక ట్రాక్టర్ పట్టుకున్నామన్నారు. మధును అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని, పొత్తూరుకు చెందిన ట్రాక్టర్ యజమాని పట్నం శ్రీనివాస్ పరారీలో ఉన్నట్టు ఎస్సై పేర్కొన్నారు.

• రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

వేములవాడరూరల్: వేములవాడ మున్సిపల్ పరిధి శాత్రాజుపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి. కోనరావుపేట మండలంలోని సుద్దాలకు చెందిన నీరటి రామయ్య, ఎరవెల్లి రమేశ్ బైక్‌పై వెళ్తుండగా శాత్రాజుపల్లి వద్ద కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం ఇద్దరిని ఆస్పత్రికి తరలించారు. పోలీసులు విచారణ చేపట్టారు.

• వ్యక్తిపై కేసు

తంగళ్లపల్లి: కులంపేరుతో దూషించి, దాడిచేసిన వ్యక్తిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసినట్లు ఎస్సై బి రామ్మోహన్ తెలిపారు. తంగళ్లపల్లి మండలంలోని ఓబులాపూర్ గ్రామానికి చెందిన వంగ విఠల్‌రెడ్డి ఆస్తి పంపకాల విషయంలో పెద్ద మనిషిగా వచ్చి చెప్పినట్టు వినడం లేదని అదే గ్రామానికి చెందిన బత్తుల వినోద్‌కుమార్‌ను అసభ్యపదజాలతో దూషిస్తూ దాడిచేసినట్లు తెలిపారు. వినోద్ ఫిర్యాదు మేరకు కేసు నమో దుచేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై పేర్కొన్నారు.

పెండింగ్ బకాయిలు విడుదల చేయాలి


మాట్లాడుతున్న గజ్జెల ప్రశాంత్

వీర్నపల్లి: పెండింగ్‌లో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కార్పొరేషన్, ట్రైకార్ నిధులు విడుదల చేయాలని బీఎస్పీ మండల అధ్యక్షుడు గజ్జెల ప్రశాంత్ అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలను పట్టించుకోవడం లేదన్నారు. వెంటనే బకాయిలు పెండింగ్ బకాయిలు విడుదల చేసి నిరుద్యోగ యువతను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. బీఎస్పీ నియోజకవర్గ కార్యదర్శి ఇసంపల్లి కొమురయ్య, గిరిజన నాయకుడు బానోత్ ప్రవీణ్ నాయక్, గుంటుకు రవి, మాట్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.